అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కేసీఆర్


కోదాడలో 2కె రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్, అధికారులు


హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : తెలంగాణలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల అమలుతో అభివృద్ధిని 2కె రన్ లాగా పరుగులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హుజూర్‌నగర్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అడ్డరోడ్డులో 2కె రన్ ప్రారంభించి గాంధీ పార్కు వరకు ర్యాలీగా పరుగెత్తారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే సైదిరెడ్డి, సీఐ రామలింగారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారుల సంప్రదాయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలంతో పాటు పోటీపడి నియోజకవర్గంలో పని చేస్తున్నామని చెప్పారు. రాజకీయాలు కేవలం ప్రజాసేవకు మాత్రమేనని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడం గర్వకారణమన్నారు. ఇప్పటివరకు రూ.3,500 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జయబాబు, అర్చనరవి, వైస్ చైర్మన్‌లు జక్కుల నాగేశ్వరరావు, చల్లా శ్రీలత, ఎంపీపీలు గూడెపు శ్రీను, పార్వతి కొండా నాయక్, జెడ్పీటీసీలు కొప్పుల సైదిరెడ్డి, జగన్ నాయక్, రాపోలు నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, బీఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, దొంతిరెడ్డి పద్మ, నియోజకవర్గంలో ని ఎస్ఐలు కౌన్సిలర్లు, కాలేజీ, విద్యార్థులు, యువకులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ స్ఫూర్తి ప్రతిబింబించేలా..

కోదాడరూరల్ : రాష్ట్ర అవతరణ స్ఫూర్తి ప్రతిబింబించేలా తెలంగాణ 2కె రన్‌ను నిర్వహించామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం కోదాడ పట్టణంలో రంగా థియేటర్ సెంటర్ నుంచి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు కోదాడ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ 2కె రన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఎంచుకున్న ఆశయాల సాధన దిశగా ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ లక్కినేని కిషోర్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సీఐలు ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు, నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అల్వాలపురంలో నూతనంగా నిర్మించిన శ్రీబాల అభయాంజనేయస్వామి, పార్వతీసమేత రామలింగేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, కొమరబండలో గంగమ్మతల్లి ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్ మీసాల శోభరాణి, సంపెట ఉపేందర్‌గౌడ్, మామిడి రామారావు, సీతయ్య, వీరబాబు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

చిలుకూరు : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కవితా జూనియర్ కళాశాల సమీపంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దూదియాతండా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ మఠాధిపతులు పమ్మి బ్రహ్మయ్యచారి, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్, సర్పంచ్‌లు కొడారు బాబు, నందలాల్, ఎంపీటీసీలు బెల్లంకొండ రమణనాగయ్య, బాణోతు కృష్ణచైతన్య, పమ్మి పిచ్చయ్యచారి, పరిపూర్ణాచారి, పమ్మి ఉపేంద్రచారి, నాగ బ్రహ్మచారి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మునగాల : మండలంలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీకృష్ణ హోమ్స్ వెంచర్‌లో నిర్మించ తలపెట్టిన శ్రీకనకదుర్గదేవి దేవాలయ నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కేసగాని వెంకటేశ్వర్లు, కారింగుల నాగమణి, ఎంపీటీసీ చింతల శ్రీను, దేవాలయ చైర్మన్లు వి.రామరాజు, బొమ్మ చినఅంజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, పచ్చిపాల వెంకటేశ్వర్లు వీరబోయిన శ్రీను, చెరవుపల్లి శ్రీలత లింగయ్య, బొమ్మ చినవెంకన్న, పూజారి సుబ్రహ్మణ్యశాస్త్రి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


మునగాల : ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్


చిలుకూరు : శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండా


దొనబండతండాలో గ్రామదేవతలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, తదితరులు


అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు

మఠంపల్లి : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ప్రధాన ఏజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాతదొనబండతండా గ్రామపంచాయితీ పరిధిలో గిరిజనులు నూతనంగా నిర్మించిన శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయం, ముత్యాలమ్మ, బొడ్రాయి ఆలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలను హాజరై, గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముడావత్ పార్వతీకొండా నాయక్, జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్, సర్పంచ్ పాండునాయక్, ఎంపీటీసీలు లక్ష్మీభరత్ నాయక్, సైదమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ వైస్ ఎంపీపీ సీతారామయ్య, రంగానాయక్, శ్రీనునాయక్, రాజేష్‌నాయక్, తదితరులు ఉన్నారు.

పిల్లుట్ల రఘు పూజలు

పాతదొనబండతండాలో జరిగిన శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయం, ముత్యాలమ్మ, బొడ్రాయి ఆలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాకు ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు హాజరై పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన అన్నదానం ప్రారంభించారు. ఆయన వెంట ఓజో ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, సభ్యులు తదితరులు ఉన్నారు.

కమణీయం.. శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, గణపతిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మండపారాధన, అగ్నిప్రతిష్ఠ, గణపతి వాస్తుహోమం అనంతరం ఉదయం 11 గంటలకు శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి –రజిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ధ్వజస్తంభం దాత సాముల శోభరాణిజైపాల్‌రెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ


గరిడేపల్లి : ఎమ్మార్సీ భవనంలో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ చత్రునాయక్


నడిగూడెం : ప్రధానోపాధ్యాయులకు దుస్తులు అందజేస్తున్న సిబ్బంది

గరిడేపల్లి : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఉచిత పాఠ్యపుస్తకాలను ఎంఈఓ చత్రునాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి మండలానికి 34 వేల 568 పుస్తకాలు రావాల్సి ఉండగా ప్రస్తుతం 21 వేయిల 900 పుస్తకాలు వచ్చాయని, మిగిలిన పాఠ్యపుస్తకాలు త్వరలోనే వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.సత్యనారాయణరెడ్డి, సీహెచ్.వెంకట్‌రెడ్డి, ఆర్.మానస, కె.రవికుమార్, సీఆర్‌పీలు రామకృష్ణ, అశోక్, వెంకటేశ్వర్లు, రాములు, ఉమ, ఎల్‌డీఏ మణి తదితరులు ఉన్నారు.

మఠంపల్లి : ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను సోమవారం ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయ ఆవరణలో మండలంలోరి ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంఈఓ చత్రునాయక్, ఐఈఆర్‌టీ రామారావు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు లూర్దుమారెడ్డి, రాధమ్మ, రామకృష్ణ, లక్ష్మణ్, పిచ్చయ్య, మనీల్‌రెడ్డి, సీఆర్‌పీలు జోనస్‌రాజ్, కమల, నాగమణి, బాలు, సామ్రాజ్యం తదితరులు ఉన్నారు.

పాఠశాలలకు దుస్తుల పంపిణీ

నడిగూడెం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి మంజూరైన దుస్తులను సోమవారం మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పాఠశాలల ప్రారంభం రోజునే దుస్తులు అందజేయడంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, సీఆర్‌పీలు బందారపు గోవర్ధన్, నందిగామ రామారావు, గురుస్వామి, ఉపాధ్యాయులు మౌలానా, పర్వతాలు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం


రేపాలలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

మునగాల : మండలంలోని రేపాల గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి సోమవారం దివ్యాంగులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాట్లాడారు. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని ధర్నాలు చేస్తూ మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తున్న వికలాంగుల సంఘాలను అణగదొక్కాలని సీఎం కేసీఆర్ దివ్యాంగుల పింఛన్‌ను కేవలం రూ.4016లు చేశారని అన్నారు. దళితబంధు మాదిరిగా వికలాంగుల బంధు పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రూ.ఆరువేల పింఛన్ అమలు చేసేంతవరకు పోరాడడానికి తమ సంఘం సిద్ధంగా ఉందన్నారు. వికలాంగుల శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేయాని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు ధైర్య వెంకన్న, రావు లింగారెడ్డి, తుమ్మ సత్యమ్మ, చిర్ర లింగమ్మ, మోత్కూరు సావిత్రమ్మ, పానుగోటి రమణ పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపనలతో గ్రామాల్లో కోలాహలం


చిలుకూరులో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు


గరిడేపల్లి : రామచంద్రాపురంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


చిలుకూరులోని వీరాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠిస్తున్న గ్రామస్తులు


కోదాడరూరల్ : ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న నాయకులు, గౌడ పెద్దలు

చిలుకూరు : పాత చిలుకూరులో బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చెన్నకేశవ ఆలయం వద్ద బొడ్రాయి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ముత్యాలమ్మ, మడేలమ్మ విగ్రహాలను, అంకమ్మ దేవాలయం వద్ద తిరుపతమ్మ విగ్రహం, గ్రామ దేవతలు, దండు మైసమ్మ విగ్రహాలు, బేతవోలు రోడ్డులో గంగమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం, హరిజనవాడలో సత్తెమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ శశిధర్‌రెడ్డి, ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, సర్పంచ్ కొడారు బాబు, ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్యయ, ప్రజాప్రతినిధులు విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. బొడ్రాయి వద్ద బోనాలు సమర్పించారు. విగ్రహాల ప్రతిష్ఠలతో గ్రామం కోలాహలంగా మారింది. భక్తులకు అన్నదాన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో ప్రత్యేక పూజలు

గరిడేపల్లి : మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో సోమవారం శ్రీకనకదుర్గమ్మ, అంకమ్మ, మారేమ్మ, పెద్దరావమ్మ, పోతరాజు విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా వేద పండితులు వేద మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హోమం, వివిధ రకాల పూజలు నిర్వహించారు. మంగళవారం విగ్రహాల ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

చిలుకూరు : చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో గల శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం, విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

నడిగూడెం : మండల పరిధిలోని ఎకలాస్‌ఖాన్‌పేటలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు జ్యోతి ప్రజ్వలన, శ్రీ విఘ్నేశ్వర పూజ, కర్మణ పున్యహవచనము, రుత్విక్వరణము, రక్షాబంధనము, నాందివాచనం, అంకురార్పణము, సర్వతోభద్రవాస్తు, నవగ్రహ పూజలు, ప్రతిమా సోదనము తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఎర్రవరంలో..

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర, సూరమాంబస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాగాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కౌండిన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎల్ఎన్ ప్రసాద్, కంఠమహేశ్వరస్వామి ఆలయ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నారగోని శంకర్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్‌గౌడ్, బెల్లంకొండ నాగేశ్వరరావు, గౌడ సంఘ పెద్దలు తదితరులు ఉన్నారు.

ఖమ్మంలో 15న బీజేపీ బహిరంగ సభ

హుజూర్‌నగర్ : ఖమ్మంలో ఈ నెల 15న జరిగే బీజేపీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సభ ఇన్‌చార్జ్ అజ్మీర ఆత్మారామ్ నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో బీజేపీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం సభకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సభతో బీజేపీ సత్తా చాటాలని అన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి తోట శేషు, గుండెబోయిన వీరబాబు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అంబళ్ల నరేష్, ఫుల్ టైమర్ స్వామికుమార్, అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వెంకటేశ్వర్లు, ఎం.చంద్రారెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు ఇంటి రవి, కుందూరు కోటిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

నడిగూడెం : ఖమ్మంలో ఈ నెల 15న నిర్వహించబోయే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు కోరారు. సోమవారం మండల పరిధిలోని నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు బండారు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ల సలహాలతో పార్టీని నడిపిస్తాం

హుజూర్‌నగర్ : సీనియర్ల సలహాలు, సూచనలతో బీజేపీని ముదుకు నడిపిస్తామని ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం హుజూర్‌నగర్‌లో బీజేపీ సీనియర్ నాయకుల సమావేశం నిర్వహించి వారి అనుభవాలు, సూచనలు, సలహాలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ల సలహాలు, సూచనలతో ప్రతి ఓటర్‌కి చేరువయ్యే విధంగా కృషి చేస్తామని చెప్పారు. అనంతరం సీనియర్లను శాలువలతో సన్మానించారు. సమావేశంలో సీనియర్ నాయకులు అద్దంకి శంభయ్య, రామినేని భిక్షమయ్య, పాలిశెట్టి అంజయ్య, జయరాం రెడ్డి, బీజేపీ నాయకులు ఎం.చంద్రారెడ్డి, ఆర్.క్రిష్ణయ్య, జి.సతీష్, ఉమా మహేశ్వరరావు, సీహెచ్.సోమయ్య, కె.వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ ధ్యేయం

హుజూర్‌నగర్‌రూరల్ : బహుజనుల రాజ్యాధికారమే బహుజన సమాజ్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గోపాలపురంలో గడపగడపకు బీఎస్పీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం బూరుగడ్డ, కరక్కాయలగూడెం, మఠ్రిగూడెం, మాధవరాయినిగూడెం గ్రామాల మీదుగా నిర్వహించిన బైక్ ర్యాలీని ప్రారంభించి, అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన సహాజ్ వాది పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి నందిగామ గోవింద్, మట్టపల్లి, రామస్వామి, వెంకటేశ్వర్లు, సురేష్, వీరాంజనేయులు, గోపి, వీరస్వామి, జోసఫ్, నవీన్, ప్రసన్న, హరీష్, చంటి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 56 శాతం సీట్లు కేటాయించాలి

గరిడేపల్లి: రానున్న ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 56 శాతం సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండు రాంబాబుగౌడ్ అన్నారు. సోమవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు విద్య, ఉద్యోగం, ఉపాధి, వైద్యం, రాజకీయ రంగాల్లో కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను బిచ్చగాళ్లుగా చూస్తోందన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓట్ల కోసం చేతి వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థికసాయం చేస్తామని ఆశ పెడుతోందన్నారు. బీసీలకు కావాల్సింది రూ.లక్ష కాదని దళితుల మాదిరిగానే బీసీ బంధు వర్తింజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు జుట్టుకొండ వెంకటరమణ, సతీష్, నరేష్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఆర్థికసాయం దరఖాస్తు గడువు పెంచాలి

నేరేడుచర్ల : బీసీలలో చేతివృత్తుల కులాలకు ప్రభుత్వం అందజేసే లక్ష రూపాయల ఆర్థికసాయానికి దరఖాస్తు గడువు తేదీని ఈ నెల చివరి వరకు పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సాయం కోసం దరఖాస్తుకు తక్కువ సమయం కేటాయించడంతో తహసీల్దార్ కార్యాలయం, మీసేవా కేంద్రాలలో రద్దీ పెరిగి సర్టిఫికెట్లు పొందడం కష్టంగా ఉందన్నారు. ఆయన వెంట యువజన విభాగం నాయకులు చిలకరాజు పట్టాబీ, సాయి కిరణ్, రవి, దుర్గయ్య, వీరబాబు, విష్ణు, కమల్, రమేష్, కిరణ్ తదితరులు ఉన్నారు.

కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి సహకారంతో సీఎస్‌సీలో హెల్త్‌కేర్ ద్వారా కార్మికులకు సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ రామావత్ శ్రవణ్‌కుమార్, క్యాంపు కోఆర్డినేటర్ నజీర్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి రేణుక, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సూరారెడ్డికి నివాళి

కోదాడరూరల్ : మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగారెడ్డి సూరారెడ్డి(65) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఇర్ల సీతరాంరెడ్డి, ఆవుదొడ్డి ధనమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటాచారి, జాబిశెట్టి ప్రసాద్, కాసాని సత్యం, రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

శివాలయానికి వాటర్ ప్లాంటు బహూకరణ


వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న సర్పంచ్ శంకర్‌రెడ్డి, దాత సైదులుయాదవ్

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో గల అన్నదాన సత్రంలో భక్తుల సౌకర్యార్థం మండల కేంద్రానికి చెందిన ఆవుల సైదులుయాదవ్ రూ. 60 వేల విలువ గల వాటర్ ప్లాంటును బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వాటర్ ప్లాంటును సర్పంచ్ శంకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. దాతను ఆలయ కమిటీ సత్కరించింది. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ కొండారెడ్డి, వర్రా వెంకటరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 13వ తేదీన ఎంపీపీ లకుమళ్ల జ్యోతి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

దిర్శించర్లలో బడిబాట ర్యాలీ


బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్లలో జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్టా మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, అన్ని సౌకర్యాలు ఉన్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, యాదగిరి, వెంకటలక్ష్మి, స్వాతి, కోటిరెడ్డి, వెంకటకృష్ణ, శంకర్ ఉన్నారు.

అనారోగ్యంతో రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు మృతి


గడ్డమీది మల్లయ్య (ఫైల్)

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు గడ్డమీది మల్ల య్య (75) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. మృతునికి కొడుకు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆయన మృతి పట్ల పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ఆయన శిష్యులు సంతాపం వ్యక్తం చేశారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


కల్లూరులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగరాజు

నేరేడుచర్ల : మండలంలోని కల్లూరు గ్రామంలో రూ. 6 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ పల్లెపంగ నాగరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పత్తిపాటి నాగవేణి, నాయకులు గురువయ్య, శ్రీనివాస్‌గౌడ్ కరుణాకర్, రంగయ్య, పద్మ, రోషయ్య, సంతోష్, కృష్ణయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, హుస్సేన్, వెంకన్న, పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు ఉన్నారు.

వెంకట్రామపురం అభివృద్ధికి 'మైహోం' చేయూత


చెక్కు అందిస్తున్న మైహోం అధికారులు

మేళ్లచెరువు : మండలంలోని వెంకట్రామపురం గ్రామ పంచాయతీ అభివృద్ధికి మైహోం సిమెంట్ పరిశ్రమ అధికారులు పది లక్షల రూపాయల చెక్కును సోమవారం సర్పంచ్ కల్పన వీరనాగిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మైహోం పరిశ్రమ అధికారులు మాట్లాడుతూ పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, అడ్వైజర్ జగన్నాధరావు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.